RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com





## విడుదలకు ముందే పెద్ది రికార్డులు

### వన్ మిలియన్ క్లబ్‌లో చేరిక

భారీ అంచనాలతో రానున్న 'పెద్ది' విడుదలకు ముందే రికార్డులు నెలకొల్పుతోంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే జూన్ 3న విడుదల కానుంది. అక్కడ ప్రీ బుకింగ్స్ ఓపెన్ కాగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. దీంతో ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వన్ మిలియన్ క్లబ్‌లోకి చేరింది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను చేరుకుని రికార్డు సృష్టించింది. 'ఆరఆరఆర' తర్వాత ప్రీమియర్స్ లోనే చరణ్‌కు ఇదే వన్ మిలియన్ మార్క్ సినిమాగా తెలుస్తోంది. మరోవైపు చిత్రబృందం ప్రచార జోరు పెంచింది. తాజాగా బుచ్చిబాబు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. చరణ్ ఎంతో కష్టపడ్డారని అన్నారు. పెద్ది అందరి గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతాడని చెప్పారు. అందుకు కారణం రామ్‌చరణ్ ఆ పాత్రలో ఒదిగిపోయిన విధానమేనన్నారు. కుస్తీ సన్నివేశాల్లో దెబ్బలు తగిలినా లెక్క చేయకుండా నటించారని ప్రశంసించారు. కంటికి గాయం అయినప్పుడు చిరంజీవి ఏమంటారో అని తనకు భయమేసిందని చెప్పారు. చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో జగపతి బాబు, శివరాజ్‌కుమార్ కీలకపాత్రలు పోషించారు.



## డాన్ -3 వివాదానికి తాత్కాలిక తెర

### రణ్‌వీర్ లీగల్ నోటీసులు.. నిషేధం ఎత్తివేసిన నిర్మాణ సంస్థ

బాలీవుడ్‌లో చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం రోజురోజుకూ ముదురుతోంది. తాజాగా ఈ వివాదం కోర్టు మెట్లెక్కింది. తనపై నిషేధం విధించిన ఎఫ్‌డబ్ల్యూఐసీఈ సంస్థకు మంగళవారం రణ్‌వీర్ లీగల్ నోటీసులు పంపారు. మరోవైపు తమకు నోటీసులు అందినట్లు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్‌మేకర్ అశోక్ పండిట్ ధ్రువీకరించారు. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించాలనుకున్న 'డాన్ 3' సినిమా నుంచి రణ్‌వీర్ మధ్యలో వైదొలిగారు. ఈ క్రమంలో.. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకూ ఆయనతో కలిసి పని చేయవద్దని ఆదేశిస్తూ ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై నటుడి టీమ్ స్పందిస్తూ.. ఆయనకు వృత్తిపై అపారమైన గౌరవం ఉందని తెలిపింది. సినిమా హిట్ కావాలని కోరుకుంటారని అందుకే ఈ వివాదంపై మౌనంగా ఉంటున్నారని వెల్లడించింది. ఈక్రమంలో బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్‌కు పెద్ద ఉపశమనం లభించింది. ఆయనపై విధించిన నాన్`కోఆపరేషన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ వెస్ట ్న ఇండియా సినీ ఎంప్లాsTÖస్ బుధవారం ప్రకటించింది. ఫర్హాన్ అక్తర్ సినిమా 'డాన్ 3' నుండి రణవీర్ తప్పుకోవడంతో ఈ వివాదం మొదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రణవీర్ సింగ్ సదరు సంస్థకు లీగల్ నోటీసు పంపిన కొద్ది గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ , ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, మరియు సినీ / టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లు ఈ గొడవలో జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో సమస్య సర్దుమణిగినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై ప్రెసిడెంట్ బి.ఎన్. తివారీ మాట్లాడుతూ.. సినీ అసోసియేషన్ల అభ్యర్థన మేరకు రణవీర్ సింగ్‌పై ఉన్న నాన్`కోఆపరేషన్ ఆదేశాలను వెంటనే రద్దు చేస్తున్నాం. నిర్మాతలు, దర్శకులు లేదా నటులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందరం కలిసి కూర్చుని మాట్లాడుకుంటాం. ఈ గొడవలో ఎవరూ గెలవలేదు, ఎవరూ ఓడిపోలేదు. రణవీర్ పంపిన నోటీసుకు మా లీగల్ టీమ్ సమాధానం ఇస్తుంది అని చెప్పారు.



## సీఎం విజయ్‌తో ఖుష్బూ సుందర్ కుటుంబం భేటీ

### కుమార్తె అవంతిక పెళ్లికి ఆహ్వానం అందజేత

ప్రముఖ నటి, బీజేపీ నాయకురాలు ఖుష్బూ సుందర్, ఆమె భర్త, ప్రముఖ సినీ దర్శకుడు సుందర్ సి. తమ కుమార్తె అవంతిక వివాహ వేడుకకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి విజయ్ నివాసానికి వెళ్లిన ఖుష్బూ దంపతులు, తమ కుమార్తె అవంతిక, కాబోయే అల్లుడు శ్రవణ్ శ్రీనివాసన్ ల వివాహ పత్రికను ఆయనకు అందజేసి ఆశీస్సులు కోరారు. ఈ ప్రత్యేక కలయికకు సంబంధించిన వివరాలను, ఫోటోలను ఖుష్బూ సుందర్ తన సోషల్ విÖడియా వేదికగా పంచుకుంది. ఈ రోజు తమ కుటుంబానికి ఎంతో ప్రత్యేకమైనది అని పేర్కొన్న ఖుష్బూ.. ముఖ్యమంత్రి విజయ్‌ను తన ప్రియమైన సోదరుడిగా అభివర్ణించింది. ఆయన ఎంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ ఎప్పటిలాగే ఎంతో ఆప్యాయతతో, చిరునవ్వుతో తమను స్వాగతించారని ఆమె రాసుకొచ్చింది.





## ఇరుమడి తాజా గ్లింప్స్ విడుదల

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో మైత్రీ మÖవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'ఇరుముడి'. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి'ని చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే బలమైన ఎమోషనల్ బాండింగ్ చుట్టూ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాగుడికి బానిసైన తండ్రి ఆ వ్యసనానికి దూరమవ్వడం కోసం అయ్యప్ప మాలా వేసిన అనంతరం జరిగిన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. అయ్యప్ప స్వామి భక్తి, అయ్యప్ప మాల నేపథ్యంతో పాటు హై`వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆధ్యాత్మికత, ఫ్యామిలీ ఎమోషన్స్ సమానంగా ఉండేలా రవితేజను ఒక సరికొత్త రిఫ్రెషింగ్ అవతార్‌లో చూపించబోతున్నాడు శివ నిర్వాణ. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కుమార్తెగా బేబీ నక్షత్ర, ఇతర కీలక పాత్రల్లో సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి విష్ణు శర్మ సినిమాటో`గ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని జులై లేదా ఆగస్టు 2026లో భారీ స్థాయిలో విడుదల చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com